ప్రజాశక్తి

మంగళవారం 18 నవంబర్ 2025   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

బీమాపై కొరవడిన ధీమా

లేబర్ సెస్సు వసూళ్లలో మీనేమేషాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కార్మికులకు చంద్రన్న బీమా పథకం అమలు కావడం లేదు. గతంలో అమలు చేసిన చంద్రన్న బీమాను అమలు చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన సిఎం చంద్రబాబు ఏడాదిన్నర దాటినా ఇంత వరకు ఈ పథకం అమలుకు విధి విధానాలు ఖరారు చేయలేదు. కార్మికులకు చనిపోయినా, అంగవైకల్యానికి గురైనా పరిహారం సకాలంలో అందడం లేదు. వేర్వేరు శాఖల ఆధ్వర్యంలో లేదా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉద్దేశించిన లేబర్ సెస్సు వసూళ్లలో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం కొరవడింది. భవన నిర్మాణాలను చేపట్టే ముందు మొత్తం నిర్మాణ వ్యయంలో ఒక శాతం లేబర్ సెస్సుకార్మిక శాఖకు చెల్లించాల్సి వుంది. పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ అధికారులు ప్లాన్ మంజూరు సమయంలోనే లేబర్ సెస్సు వసూలు చేయాల్సి ఉంది. గ్రామాల్లో పంచాయతీ అధికారులు ప్లాన్ మంజూరు కాకుండానే చాలా మంది నిర్మాణాలు చేపట్టడం వల్ల లేబర్ సెస్సు కార్మిక శాఖకు జమ

కావడంలేదు. పంచాయతీల్లో చాలా నిర్మాణాలు పూర్తయిన తరువాత ప్లాన్ మంజూరు చేస్తున్నారు. దీంతో లేబర్ సెస్సు వసూళ్లలో తీవ్ర జాప్యమవుతోంది. సిఆర్‌డిఎ పరిధిలో రాజధాని గ్రామాల్లో లేబర్ సెస్సు నిబంధనల ప్రకారం వసూలు చేయడం లేదని తెలిసింది. కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించే వివిధ పథకాలు ఈ సెస్సు ద్వారానే ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రధానంగా కార్మికులకు ప్రమాదంలో మృతి చెందితే ఎక్స్‌గ్రేషియా, బీమా చెల్లింపునకు ఈ నిధులను వినియోగిస్తున్నారు. కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర కార్మికులకు కూడా ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ నిధులు సరిగా వసూలు కాక గత ఏడాదిన్నరగా చంద్రన్న బీమా పథకం కూడా అమలు కావడం లేదు.

ఉమ్మడి జిల్లాలో లేబర్ సెస్సు ద్వారా రూ.25 నుంచి 40 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా. కానీ జిల్లా నుంచి రూ.20 కోట్లు కూడా వసూలు కావడం లేదు. కొన్ని నిర్మాణ కంపెనీలు మునిసిపల్, పంచాయతీ అధికారులతో అవగాహన ఏర్పరచుకుని లేబర్ సెస్సు సకాలంలో చెల్లించడం లేదని, నిర్మాణాలు పూర్తయిన తరువాత ఆలస్యంగా చెల్లిస్తున్నట్టు తెలిసింది. కొంతమంది కుంటిసాకులు చెబుతూ ఏళ్ల తరబడి లేబర్ సెస్సు చెల్లించడం లేదు. అనధికారిక నిర్మాణాలకు బిపిఎస్ స్కీం ద్వారా క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చినప్పుడు లేబర్ సెస్సు చెల్లించవచ్చని చాలామంది ప్లాన్ మంజూరు సమయంలో చెల్లించకుండా దాటవేస్తున్నట్టు కార్మిక శాఖాధికార్లు చెబుతున్నారు. సిఆర్‌డిఎ ద్వారా ప్లాన్ మంజూరు చేస్తే సంబంధిత

▶ 2లో

అమరావతికి చట్టబద్ధత అవసరం

రాజధాని రైతుల గోడు వినండి : ఐక్య కార్యాచరణ సమితి వినతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని అమరావతికి చట్టబద్ధతకు పార్లమెంటులో చట్టం చేసేలా చూడాలని అమరావతి రైతుల ఐక్య కార్యాచరణ సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టేలా కృషి చేయాలని సమితి నాయకులు జమ్ముల శ్యాం కిషోర్ కోరారు. సమితి సమావేశం గుంటూరులో సోమవారం నిర్వహించగా విలేకర్లతో శ్యాం కిషోర్ మాట్లాడుతూ రాజధానికి భూములిచ్చిన రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించామని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర దాటినా రాజధాని రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని, గత ఆగస్టు 5న మంత్రి నారాయణను కలిసినా ఇప్పటికీ స్పందన లేదని అన్నారు. సిఎం తమకు సమయం ఇవ్వడం లేదన్నారు. భూములిచ్చిన సన్న, చిన్నకారు రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాజధాని అభివృద్ధి ఎంత ముఖ్యమో రైతుల సమస్యల పరిష్కారామూ అంతే ముఖ్యమని అన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల చివర్లో మరోసారి సమావేశమై పోరాట కార్యాచరణ ఖరారు చేస్తామని తెలిపారు.

అనుమోలు బాలమురళీ మాట్లాడుతూ రాజధాని నిర్మాణంలో రైతులు భాగస్వామ్యులను చేయాలన్నారు. సమస్యల జాబితాను అధికారులకు ఇచ్చామన్నారు. రాజధాని కౌలు సమస్య పరిష్కారమైందని చెప్పారు. గ్రామకంఠాల సమస్య, జరీబు భూముల సమస్య పట్టించుకోవడం లేదన్నారు. రాజధాని రహదారుల కోసం మళ్లీ భూములు తీసుకుంటున్నారని, రోడ్లకు భూముల గురించి తమ

▶ 2లో

హజ్ యాత్ర మృతుల కుటుంబాలను కేంద్రం ఆదుకోవాలి : నశీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సౌదీలో రోడ్డు ప్రమాదంపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మృతి చెందిన 45 మంది హైదరాబాద్ వాసులే కావడం, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలను విషాదంలో ముంచెత్తిందని, మృతుల్లో 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది మృత్యు వాత పడ్డారని, ఇది తనను కుంగదీసిందని ఆవేదన వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వంతోపాటు సౌదీ ప్రభుత్వం కూడా అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పిల్లలతో మట్టి పని చేయించారని షోకాజులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పిడుగురాళ్ల మండలం కరాలపాడు జెడ్‌పి పాఠశా లలో విద్యార్థులతో మట్టి పనులు చేయించినట్టు సామాజిక మాధ్యమాల్లో వార్తలపై జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళ స్పందించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వడితే రాజు నాయక్, పిఇటి అశోక్ కుమార్‌కు షోకాజు నోటీసు లు జారీ చేశారు. ఈ అంశంపై కమిటీ వేసి, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించినట్టు తేలితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కష్టాల్లో కల్లుగీత కార్మికులు

- వృత్తిదార్ల సమస్యలపై కమిషర్‌కు సంఘం వినతి
- బెల్టు షాపుల నిర్మూలన, ఎక్స్‌గ్రేషియే పునరుద్ధరణకు డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న సంఘం నాయకులు

కష్టాల్లో ఉన్న కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని, కల్లు అమ్మకాలు దెబ్బతీస్తున్న బెల్ట్ షాపులు, నకిలీ మద్యాన్ని పూర్తిగా అదుపు చేయాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్‌కు నాయకులు సోమవారం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మీడియాతో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.నరసింహమూర్తి, అధ్యక్షులు వాక రామచంద్రరావు మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ హామీ ఇచ్చారని, పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని చెప్పారు. తాటికల్లు, తాటి బెల్లం వల్ల అనేక ఉపయోగాలున్నట్లు ఆయుర్వేద వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు నిర్ధారించారని, టెక్నాలజీకి అనుగుణంగా గీత వృత్తిని ఆధునికరించి, ప్రోత్సహించడం ద్వారా దీనిపై ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్ పునరుద్ధరించాలన్నారు. 2017లో రద్దు చేసిన ఎక్స్‌గ్రేసియేను పునరుద్ధరించి ప్రమాదంలో చనిపోయిన, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చెట్టుకు రూ.10 చొప్పున కట్టించుకొని, గీత కార్మికునికి చెట్టుపై హక్కు కల్పించాలని కోరారు. ఈత వృత్తికి రక్షణ కల్పించి, ఉపాధి అవకాశాలు పెంచాలని, నీర, తాటి ఉత్పత్తుల

▶ 2లో

రైల్వే జిఎంకు సమస్యలు విన్నవిస్తున్న ఎంపీ

పల్నాడులో రైల్వే అంశాలపై జిఎంకు ఎంపీ వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పరిధిలోని పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవను లోక్‌సభలో టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. జిఎంను సికింద్రాబాద్‌లో సోమవారం కలిసిన ఎంపీ వినతిపత్రం ఇచ్చారు. పెదకూరపాడు ఎల్‌సి నం.27, సత్తెనపల్లి ఎల్‌సి నం.40, పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు ఎల్‌సి నం.81 వద్ద మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఒబి) నిర్మాణానికి టెండర్లు పిలిచి త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరారు. బెల్లంకొండ ఎల్‌సి నం.53 వద్ద ఆర్‌ఒబిని మంజూరు చేయాలని, గురిజవోలు-మేరికపూడి గ్రామాల మధ్య ఎల్‌సి నం.గేట్ 294ను ప్రస్తుత స్థానం నుండి 150 మీటర్లు పక్కకు

▶ 2లో

ప్రమాదాల కేంద్రాల గుర్తింపు

జాతీయ రహదారిపై అధికారుల అధ్యయనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు సౌత్ సబ్ డివిజన్‌లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన రోడ్డు భద్రతా చర్యలను డిఎస్‌పి భానోదయ సోమవారం పరిశీలించారు. సౌత్ సబ్-డివిజన్ పరిధిలో సుమారు 28 కిలోమీటర్ల జాతీయ రహదారి ఉందని, ఈ ప్రాంతంలో ప్రమాదాలకు అవకాశం ఉన్న 12 కీలక ప్రాంతాలను గుర్తించినట్టు భానోదయ తెలిపారు. నల్లపాడు, ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని జాతీయ రహదారిపై అధికారుల బృందం సమగ్ర అధ్యయనం చేసిందన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించి, ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలను మరింత బలోపేతానికి చర్చించారు. ప్రమాద స్థలాల్లో సరిపడా లైటింగ్, హెచ్చరిక బోర్డులు, సూచిక చిహ్నాలు, రిఫ్లెక్టివ్ మార్కిం గ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు. సీసీటీవీ కెమెరాలు, ప్రమాద ప్రాంతాల వద్ద ఫెన్సింగ్, వాహనాల వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రహదారి రూపకల్పనలో అవసరమైన ఇంజినీరింగ్ మార్పులపై సాంకేతిక అధ్యయనం చేయాలని తలపెట్టారు. పాదచారుల భద్రత కోసం పాదచారి మార్గాలు, జీబ్రా క్రాసింగ్‌లు, అవసరమైతే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను పరిశీలించాలన్నారు. అధిక ట్రాఫిక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ అవసరంపై చర్చించారు. ఈ అధ్యయనం ఆధారంగా ఒక ప్రత్యేక సాంకేతిక నివేదికను జాతీయ రహదారుల అథారిటీకి పంపాలని నిర్ణయించారు. పరిశీలనలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరి, జాతీయ రహదారుల సీనియర్ ఇంజినీర్ దత్తాత్రేయ, నల్లపాడు సిఐ వంశీధర్ , ప్రత్తిపాడు సిఐ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

ఐద్వా గుంటూరు నగర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- గుంటూరు

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో పలకలూరు రోడ్డులో గల మామిడి తోటలో ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్. అరుణ మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక పనిలో అలిసిపోతూ, కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అయ్యే మహిళలకు ఈ కార్యక్రమం ఆటవిడుపుగా ఉంటున్నారు. కుల, మతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. మహిళల సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాడుతుందని, సమస్యల పరిష్కారానికి, మహిళలపై జరిగే హింస దాడులను ఎదుర్కొనేందుకు మహిళలు ఐక్యం కావాలని అన్నారు.అనంతరం ఐద్వా నగర కమిటీ 15 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా టి .రాధ, ఏ. కళ్యాణి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు కే శ్రీనివాస్ ,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి. రమణ ,జన విజ్ఞాన వేదిక నాయకులు ఎండి అక్బర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్. పద్మ అనురాధ, స్వాతి, షకీలా , ఎమ్మార్ దేవి, పాతిమా, నూర్జహాన్, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమ చట్టంపై సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

సదస్సులో మాట్లాడుతున్న సయ్యద్ జియావుద్దీన్

తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం 2007పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో సోమవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్యానెల్ అడ్వకేట్ కట్ట కాళిదాసు మాట్లాడుతూ వృద్ధులకు ఉన్న అన్ని రకాల చట్టాలగురించి, వాటి ఉపయోగాల గురించి విపులంగా వివరించారు. హాస్పిటల్లో, వృద్ధాశ్రమాలలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వారికి ఉన్న వసతులు, సదుపాయాల గురించి వివరించారు. పారా లీగల్ వాలంటీర్ ఎం.డి.రఫీ మాట్లాడుతూ ఆర్‌డిఒ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్‌కి న్యాయపరమైన సల హాలు, సేవలు ఎలా అందుతాయో తెలియజేశారు. గుంటూరు సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కైలాసనాథ్, వైస్ ప్రెసిడెంట్ కె.వి.చలపతి రావు ప్రసంగించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కి ఉన్న న్యాయపరమైన హక్కుల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రగతి వద్ధాశ్రమం , ఉదయశ్రీ వద్ధాశ్రమం , కొత్తపేట వద్ధాశ్రమం నుండి వద్దులు, సీనియర్ సిటిజన్స్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పత్తిపాడులోని నవీన ఆదర్శమహిళామండలి వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడి వారికి న్యాయపరమైన సలహాలు ఇచ్చారు.

పిజిఆర్‌ఎస్‌లో ఐదు అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐదు అర్జీలు స్వీకరించినట్లు తెనాలి తాశీల్దార్ కెవి గోపాలకృష్ణ తెలిపారు. ఎమ్మార్వో మాట్లాడుతూ మల్లెపాడు ప్రాంతానికి సంబంధించి-1, రైతుల సమస్యలపై-2, కొలకలూరు-1, సిబిఎన్ కాలనీ సమస్యపై ఒకటి మొత్తం ఐదు అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : 33కెవి సిసిఎల్ ఫీడర్ అలాగే 11 కె.వి విద్యుత్ లైన్లు మరమ్మతులు కారణంగా పట్టణంలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సబ్ డివిజన్ తెనాలి డిఈఈ బోరుగడ్డ అశోక్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు అంతరాయం కలిగిస్తున్న అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలను తొలగిస్తున్నందున పట్టణంలో సుల్తానాబాద్ వడ్డెర కాలనీ, ఆలపాటి నగర్, సరళ నగర్ ప్రాంతాల్లో ఉదయం 08:00 గంటలు నుంచి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఫిర్యాదుదారులకు భరోసా కల్పిస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలకు సత్వర న్యాయం అందించడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక యొక్క ప్రధాన లక్ష్యం అని .జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమ వారం ప్రజల నుంచి వినతులను ఆయన స్వీకరించారు. ఈ వేదికలో జిల్లా ప్రజలు తమ సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులను ఎస్‌పికి మరియు ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు వివరించారు. ఎస్‌పి జిందాల్ మాట్లాడుతూ స్వయంగా సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోగా చట్టపరంగా పూర్తి చేయాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదును పూర్తిగా విచారించి, సమస్యను పూర్తిగా పరిష్కరించడం ద్వారా ప్రజలు మరలా పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా చూడాలని కోరారు. ప్రజల సమస్య లను పరిష్కరిస్తూ, వారికి భరోసా, నమ్మకం కలిగించే విధంగా నిలవాలని, బాధితుల పట్ల ప్రతి అధికారి సానుభూతితో వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ పట్ల ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కుటుంబ సమస్యలు, ఆస్తి సంబంధిత తగాదాలు, భూ వివాదాలు, రుణ, ఆర్థిక సమస్యలు, మోసపూరిత కేసులు, సామాజిక అసౌకర్యాలు, వ్యక్తిగత వివాదాలు వంటి పలు అంశాలకు చెందిన అనేక ఫిర్యాదులు అందాయని, వాటిని వెంటనే విచారణ చేయాలని ఆదేశించారు. ఫిర్యాదు దారునికి తన ఫిర్యాదు యొక్క పురోగతి గురించి, సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అదనపు ఎస్‌పిలు రమణమూర్తి, డిఎస్‌పిలు శ్రీనివాసరెడ్డి, అరవింద్, భానోదయ తదితరులు పాల్గొన్నారు.

బీమాపై కొరవడిన ధీమా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు లేబర్ సెస్సు వసూలు చేసి కార్మిక శాఖ జమ చేయాల్సి ఉంది. వీటిపై తాము అధ్యయనం చేసి నోటీసులిచ్చి జరిమానాతో వసూలు చేస్తున్నట్లు కార్మిక శాఖ అధికారి ఒకరు తెలిపారు.

కార్మిక శాఖ అధికారులపై కలెక్టర్ ఆదేశాలు

రాజధాని ప్రాంతంలో ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం నిర్వాహకులు లేబర్ సెస్సు కట్టడం లేదని తక్కెళ్లపాడుకు చెందిన కిలారు రాజారమేష్ సోమవారం గ్రీవెన్సులో ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా... కార్మికశాఖ ఉప కమిషనర్ గాయత్రిని వివరణ కోరారు. ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం వారు కార్మిక శాఖకు రూ.5.13 కోట్ల లేబర్ సెస్సు బకాయి ఉన్నారని రాజా రమేష్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇంకా పలు అంశాల్లో విశ్వవిద్యాలయం అధికారులు కార్మిక శాఖ రూల్స్ పాటించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేసి వెంటనే లేబర్ సెస్సు వసూలు చేయాలని కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు.

పల్నాడులో రైల్వే అంశాలపై జిఎంకు ఎంపీ వినతి

(మొదటి పేజీ తరువాయి)

తరలించాలని కోరారు. మాచర్ల రైల్వే స్టేషన్ వెనుక భాగంలో ఫుట్‌పాత్ నిర్మించాలని, కాలువ నిర్మాణంతోపాటు ఆర్‌అండ్ బి రోడ్ నుండి మాచర్ల రైల్వే స్టేషన్ వరకు దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయాలని, గురజాల, రెంటచింతల రైల్వే స్టేషన్లలో ప్రాథమిక సౌకర్యాలు, మాచర్ల-విజయవాడ మెము రైల్ (నం.67228)కు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పిడుగురాళ్ల రైల్వే స్టేషన్‌లో ఎంప్లాయిస్ రైలు, ఎల్‌టిటి, భవనగర్ ఎక్స్‌ప్రెస్‌లు, పెదకూరపాడు రైల్వే స్టేషన్‌లో పల్నాడు, డెల్టా ఎక్స్‌ప్రెస్, పేరేచర్ల రైల్వేస్టేషన్‌లో ఔరంగాబాద్-గుంటూరు రైళ్లను ఆపాలని కోరారు. గుంటూరు - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ పేరును అనవేమ ఎక్స్‌ప్రెస్ రైలుగా మార్చడంతోపాటు పల్నాడు ప్రాంతంలో ఆలస్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే రైల్వే ప్రయాణికులకు భద్రత సౌకర్యాలు పటిష్టం చేయాలని విన్నవించారు.

అమరావతికి చట్టబద్ధత అవసరం

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్లను అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. మహిళా రైతు గోవిందమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కూడా తాము రోడ్లపైకి రావాల్సి వస్తోందని, అధికారులను గ్రామ స్థాయిలో రైతు కమిటీలు కలిసే పట్టించుకోవడం లేదని, ఇంతే కొనసాగితే పోరాటమే శరణ్యమని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. భూములు ఇచ్చింది అధికారులతో మాటలు పడటం కోసం కాదన్నారు. రాజధాని మహిళా రైతు వరలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబును చూసి రాజధానికి భూములిచ్చామని, ఇప్పుడు సిఆర్‌డిఎ అధికారులు సమస్యలు కూడా సిఎంకే చెప్పుకోవాలని అంటున్నారని, మరి సిఆర్‌డిఎ అధికారులు ఎందుకని ప్రశ్నించారు. గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తే చెత్త బుట్టలో పడేస్తున్నారని, రాజధాని ఉద్యమం సందర్భంగా తమపై పెట్టిన కేసులను తొలగించలేదని తెలిపారు. రాజధాని జేఏసీను కూడా సిఆర్‌డిఎ అధికారులు లెక్క చేయటం లేదన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో లేని భూముల్లో ప్లాట్లు కేటాయిస్తే వాటిని ఏం చేయాలన్నారు. సమావేశంలో ఇందుర్తి నరసింహారావు, గొర్నేని స్వరాజ్యరావు, కొమ్మినేని సత్యనారాయణ, జమ్ముల అనిల్ పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడు తున్న సంఘం నాయకులు

కష్టాల్లో కల్లుగీత కార్మికులు

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలు పెట్టాలని కోరారు. అనకాపల్లి, పరవాడ, శ్రీకాకుళం, అమలాపురం, రాజమండ్రి, ములకలపల్లి, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో స్పిరిట్‌తో కల్తీ మద్యం తయారుచేసి చిరు పరిశ్రమలుగా నడుపుతున్నట్లు మీడియా ద్వారా తెలిసిందని, వాటిపై సిబిఐ ద్వారా సమగ్ర విచారణ జరపాలని కోరారు. కేరళ రాష్ట్రం మాదిరి గీత వృత్తికి రక్షణ కల్పించాలని, కల్లు అమ్మకాలకు ఆటంకాలు కల్పించొద్దని కోరారు. వృత్తి నిర్వహణలో ప్రమాదాలు తగ్గించేందుకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని, కల్లు తెచ్చుకునేందుకు ద్విచక్ర మోటార్ సైకిళ్లు ఇవ్వాలని, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులోని రాష్ట్ర తాటి బెల్లం ఫెడరేషన్‌కు నిధులు కేటాయించి బెల్లానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్ర దేవుడు, సహాయ కార్యదర్శులు బి.చంటి, బి.నాగేశ్వరరావు, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

గుంటూరులో వైసిపి నేతల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

హిందూపురంలో వైసిపి కార్యాలయంపై దాడికి నిరసనగా గుంటూరులో ఆ పార్టీ నాయకులు సోమవారం నిరసన తెలిపారు. స్థానిక లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పై రాజకీయ విమర్శలు చేస్తేనే టిడిపి వారు తమ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఆరోపించారు. బాలకృష్ణ అసెంబ్లీలో మాజీ సిఎం జగన్‌ను, మాజీ కేంద్ర మంత్రి చిరంజీవిని విమర్శించి వ్యక్తిగత ఆరోపణలు చేసినప్పుడు తమ పార్టీ ఎటువంటి దాడులకు పాల్పడలేదన్నారు.బాలకృష్ణ అసెంబ్లీకి మద్యం సేవించి వచ్చినా టిడిపి నాయకులు ఎవ్వరూ కనీసం ఖండించలేదన్నారు. తమ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని శిక్షించాలన్నారు. వివిధ నియోజకవర్గ సమన్వయకర్తలు వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు), దొంతిరెడ్డి వేమారెడ్డి, అంబటి మురళీకృష్ణ , షేక్ నూరి ఫాతిమా, నిమ్మకాయల రాజు నారాయణ మరియు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - మాచర్ల

ఇటీవల జేపీసీ తో జరిగిన సమావేశాల్లో పెన్షనర్లకు క్వాంటం ఆఫ్ పెన్షన్ ను సరిచేసి పూర్వం లాగా పెన్షనర్లకి లబ్ది చేకూర్చే ఉత్తర్వులు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని, కానీ దానిపై ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామకష్టారావు తెలియజేశారు. స్థానిక పెన్షనర్స్ హోమ్‌లో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన వారికి సంబంధించి ఎస్ హస్నుడు ఫ్యామిలీ పెన్షన్ ను మార్పులకు లోను చేసిందని, గతంలో లాగా ఏడు సంవత్సరాల సమయాన్ని ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేట్ అధ్యక్షుడు మర్రెడ్డి మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం కింద పెన్షనర్లకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉందని తెలియజేశారు. సమావేశానికి ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, సహ కార్యదర్శి గౌస్, ట్రెజరర్ గాలిబ్, ఈశ్వరయ్య, నాగిరెడ్డి, కిరీట్ రెడ్డి, హేమలత, మాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలతో చెలగాటమాడుతున్న కలుషిత తాగునీరు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో మున్సిపల్ కార్పొరేషన్ తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి అన్నారు. సోమ వారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ నేరుగా శుద్ధిచేసిన కృష్ణానది జలాలను పైపులైన్ ద్వారా తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ సగానికిపైగా మంగళగిరి ఓపెన్ ఛానల్ నుండి కలుషితమైన నీటిని తీసుకుంటున్నారన్నారు. తక్కెళ్లపాడు హెడ్ వాటర్‌వర్క్స్ నుండి 132 ఎం.ఎల్.డి, జాగర్లమూడి నుండి వచ్చే 10 ఎం.ఎల్.డిలతో కలిపి మొత్తం 142 ఎం.ఎల్.డిల త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ లోపభూయిష్టమైన సరఫరా వ్యవస్థతో అంతరాయం కలగకుండా నగరం మొత్తానికి శుద్ధ జలాన్ని అందించలేకపోతున్నారని అన్నారు. సరఫరా వ్యవస్థలో కీలకమైన ఓవర్ హెడ్ ట్యాంక్ల వద్దపై కప్పులు కూలిపోయి పక్షులు, కోతుల కళేబరాలతో కుళ్లిపోయి కలుషితమైన నీటిని నగర ప్రజలకు సరఫరా చేయడం బాధాకరమన్నారు. తద్వారా సక్రమించే అతిసారం, కలరా లాంటి ఉదరకోశ వ్యాధులతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. నగర పరిధిలోని 62 ఇ.ఎల్.ఎస్.ఆర్‌లు, సంపులను ప్రతినెలా శుభ్రపరిచి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, యుద్ధ ప్రాతిపదికన నగరంలో పై కప్పులు ఊడిపోయి వాడేందుకు పనికిరాని 8 ఓవర్ హెడ్ ట్యాంకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడిగా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరుస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలను వినియోగించుకోకుండా, ప్రత్యేక ఏజన్సీని నియమించి ఒక్కో ట్యాంక్ క్లీనింగ్‌కు సుమారు రూ.1.5 లక్షలు వెచ్చించటం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అన్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు కె.రాఘవరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి , రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు వల్లూరి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మృతి చెందిన మురళి

మంగళగిరిమండలం కురగల్లు గ్రామంలో సోమవారం కురగల్లు గ్రామం నిడమర్రు జరిగిన వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడు. ఏ. మురళి అనే వ్యక్తి కురగల్లు గ్రామం నుంచి నిడమర్రు వైపు వస్తుండగా ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొంది దుర్ఘటనలో మురళి అక్కడికక్కడే మృతి చెందారు. మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు నిందితుడిని అదుపులోనికి తీసుకుని లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రిసిటీ కేసు

ప్రజాశక్తి - యడ్లపాడు

ఎడ్లపాడు గ్రామంతుమ్మపూడి సంపత్ కుమార్ అతని బంధువు కొడిరెక్క జయరాజుతో కలిసి ఈనెల 16వ తేదీ సాయంత్రం 6.30గంటలకు మోటార్ సైకిల్‌పై ఎడ్లపాడు సెంటర్ వైపు వెళ్తుండగా వెనుక నుంచి ఎవరో పిలిచినట్లు అనిపించి సడన్‌గా బ్రేక్ వేశాడు. వారి వెనుక వస్తున్న ఎడ్లపాడు గ్రామానికి చెం దిన బాషా, మరో ఇద్దరి బైక్ ఢీ కొట్టింది. ఈ క్రమంలో వారిరువురి మధ్య గొడవ జరిగింది. వారిలో ఒకరు కడియంతో సంపత్ తలపై కొట్టగా రక్తగాయం అయింది. ఆ విషయమై ఫిర్యాదు చేయగా భాష, ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయం గురించి మాట్లాడడానికి వచ్చిన ఒరుసు ఏడుకొండలుపై ఎడ్లపాడు గ్రామానికి చెందిన అనంతరాజు, మరికొంత మంది దాడి చేశారు. సదరు ఘటనపై ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరొక కేసు నమోదు చేయడమైనది.

గాయపడిన యువతి మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని మోరంపూడి గ్రామ సమీపంలో ఈనెల 10వ తేదీ సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన బేతపూడి గ్రామానికి చెందిన వృద్ధుడు కర్నాటి వెంకట్రావు, అమర్తలూరు గ్రామానికి చెందిన మూగ,చెవిటి యువతీ జాలాంతక శిరీష (21)ను దుగ్గిరాల 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరి పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఈనెల11వ తేదీ కర్నాటి వెంకటరావు, 17 తేదీన శిరీష మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు వద్దు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఫుట్పాత్‌పై అనధికారికంగా వ్యాపారాలు చేయవద్దని పోలీసులు హెచ్చరించారు. తెనాలి నంది వెలుగు మార్గంలో ఫుట్‌పాత్‌పై స్వెటర్స్, పండ్లు, కూరగాయల వ్యాపారాలు పెరిగిపోయాయి. పట్టణానికి వచ్చిపోయే వారు రోడ్డుపై వాహనాలు నిలిపి, వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇది ట్రాఫిక్‌కి తీవ్రఅంతరాయంగా మారడంతో తక్షణమే ఫుట్‌పాత్ ఖాళీ చేయాలని పోలీసులు ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. త్రీ టౌన్ సిఐఎస్‌సాంబశివరావు, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

అన్నదానంతో సందడిగా మారిన ప్రాంతం

4 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లి

కళ్ళం రత్తారెడ్డి-తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సిఎస్‌ఆర్ కళ్యాణమండపం రోడ్డులోని వారి సొంత భూమిలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 4వేలమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రాంత మంతా ప్రజల సందడితో కోలాహలం నెలకొంది. కార్యక్రమంలో కళ్ళం రామిరెడ్డి, సాంబిరెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, కళ్ళం రాజశేఖర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

దివ్యాంగుడితో మాట్లాడుతున్న హెల్త్ డైరెక్టర్ చక్రధర్‌బాబు

సామాజిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సదరం క్యాంప్ పారదర్శకంగా జరగాలని ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.యన్ చక్రధర్ బాబు అన్నారు. సోమవారం ప్రత్తిపాడు నియోజక వర్గ కేంద్రంలోని సామా జిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న సదరం ప్రత్యేక వైద్య శిబిరాన్ని, ఆసుపత్రి పరిసరాలను, అందుబాటులో ఉన్న వైద్య వనరులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యత ను పరి శీలించారు. సదరం అర్థో డాక్టర్ చైతన్యతో దివ్యాంగులకు సదరం క్యాంప్‌లో కొనసాగుతున్న పరీక్షలు, జరుగుతున్న దివ్యాంగుల నిర్ధారణ ప్రక్రియను అడిగి తెలుసు కున్నారు. శిబిర నిర్వహణలో చేసిన ఏర్పాట్లు-ప్రతి కౌంటర్ వద్ద సిబ్బంది, రిజిస్ట్రేషన్, పరీక్షలు, సర్టిఫి కేట్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శిబిరానికి హాజరైన దివ్యాంగ లబ్ధిదారులతో మాట్లాడారు. పరీక్షలు జరుగుతున్న తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని రక్త నమూనాల ల్యాబ్ సేవలు పరిశీలించి రోజు ప్రోగ్రెస్ పరిశీలించారు ఆదివారం జీరో ఉండటంపై ఆరా తీసి సెలవు అయిన ప్పటికీ ప్రజలకు సేవలు అందేలా చూడాలని అన్నారు. ప్రసవ సేవలు, రోజువారీ ఓపి, ఐపి సేవలు ఎలా అందిస్తున్నారో, సిబ్బంది అందుబాటులో ఉండడంపై, ఆధునిక వైద్య పరికరాల వినియోగంపై సమీక్షించారు. ఆయన వెంట డిసిహెచ్ రంగారావు, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సాయి మౌనిక, జనరల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ జనరల్ సర్జరీ డాక్టర్ యన్ పావని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ అనస్థీ షియా డాక్టర్ యస్.వర్షశ్రీ, సివిల్ అసిస్టెంట్ సర్జన్, పీడియా ట్రిక్ డాక్టర్ సి.నాగార్జున హెడ్‌నర్స్ శారదదేవి హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి పక్కన ఉన్న గృహ నిర్మాణదారులు డైరెక్టర్ కె.వీ. యస్ చక్రధర్ వద్దకు వచ్చి ఆసుపత్రి మరుగుదొడ్డి, మురుగు భయంకరమైన పాములతో ఇబ్బందిపడుతున్నామని తెలిపారు. తుపాన్‌కి పెద్ద చెట్టు ఇంటిపై పడిపోయిందనీ, డ్రైనేజీ లేకపోవడంతో వర్షం వస్తే నీళ్లు ఆసుపత్రిలోకి, మా ఇళ్లలోకి వస్తున్నాయనీ పరిశీలించాలని వారు కోరారు. వెంటనే హాస్పటల్‌కి గ్రాంట్‌కి లెటర్ పెట్టాలని డిసిహెచ్ రంగారావుకి, సంబంధిత జెఈ వెంకటేశ్వర్లుకి తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిసిపిఓ విజయకుమార్

పోలీసుల వద్ద పిల్లల డేటా తప్పనిసరి

ప్రజాశక్తి - దుగ్గిరాల

పిల్లలకు సంబంధించిన డేటా ప్రతి మహిళా పోలీస్ వద్ద తప్పనిసరిగా ఉండాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్.విజయ కుమార్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. పాఠశాలలకురాని పిల్లలు, కిషోర్ బాలికల వివాహస్థితి, అత్యాచారాల బారిన పడిన బాలికల వివరాలు, నివారణ కానీ వ్యాధుల బారిన వారు, అనాథ పిల్లల వివ రాలు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు లాంటి ఎనిమిది అంశాలకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఉండాలని కోరారు. ప్రతి మొదట,మూడవ శుక్రవారం బాలల సంక్షేమ, పరి రక్షణ కమిటీ సమావేశాలు ప్రతి రెండు, నాలుగో శనివారం హైస్కూల్ లో కిషోర్ బాలికల పోషకహారం రక్తహీనత బాలికల ఉన్నత విద్య బాల్య వివాహాలు వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పిం చాలని కోరారు.సిడిపిఓ కేసరిత ఈవోపిఆర్ జవహర్లాల్ నెహ్రూ సూపర్వైజర్లు కోటేశ్వరావు వాణి ఏఎన్ఎంలు ఆశావర్కర్లు అంగ న్వాడీలు పాల్గొన్నారు.

బకాయిల వసూలు వేగవంతం చేయండి

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ పరిధిలో పన్ను బకాయిల వసూళ్ళు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పల నాయుడు ఆదేశించారు. కౌన్సిల్ హాల్లో సోమవారం రెవెన్యూ విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటివరకు జరిగిన వసూళ్లు, బకాయిల వివరాలను రెవెన్యూ అధికారి రాం ప్రసాద్ ద్వారా తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పట్ట ణంలో పన్ను బకాయిలను తక్షణమే వసూలు చేయాల న్నారు. ప్రజలు కూడా పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు అడ్మిన్ సెక్రటరీలు, రెవిన్యూ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

చికిత్స పొందుతున్న రవి

బావపై బావమరిది దాడి

ప్రజాశక్తి - తాడేపల్లి

బావపై బావమరిది దాడి చేసిన సంఘటన తాడేపల్లి పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బావమరిది దాడిలో గాయపడిన బావ ప్రస్తుతం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చావు బతుకులు మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాల మేరకు మంగళగిరి రత్నాల చెరువులోనివాసం ఉంటున్న బి వాసు గంజాయికి మత్తు పదార్థాలకు బానిస అయ్యాడు. వాసు బావ రవి బావమరిదిని గంజాయిని నుంచి దూరం చేద్దామనే ఉద్దేశంతో తన ఇంటికి తీసుకొచ్చి మంచి మాటలు చెప్తూ జాగ్రత్తగా చూసుకుంటున్నాడు. ఈనెల 14వ తేదీ వాసు అక్క నాగమణి పనిమీద బయటకు వెళ్ళింది. ఇంట్లో ఒంటరిగా నిద్రపోతున్న బావ రవిపై బావమరిది వాసు దాడి చేయడంతో రవి తీవ్రంగా గాయపడ్డాడు. పక్కనే ఉంటున్న అతని తమ్ముడు రమేష్‌కు విషయం తెలిసి వెంటనే తన అన్న రవిని విజయవాడ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. సోమవారం పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి డాక్టర్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. భార్య నాగమణి తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వాసుని అదుపులోకి తీసుకున్న తాడేపల్లివాసుని పోలీసులు అటెంప్ట్ మర్డర్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 వేల సాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆర్థిక సాయం చేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్

అనారోగ్యంతో బాధపడుతున్న ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామానికి చెందిన కూరపాటి ప్రసాద్‌కు టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, టిడిపి గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీను ద్వారా విషయం తెలుసుకొని, రూ.25 వేలు, మక్కపాటి ఏసు ప్రసాద్ రూ.10వేలు సోమవారం రాత్రి బాధితుడు ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో బాధితుడు కూరపాటి ప్రసాద్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశామన్నారు. ఆర్థిక సహాయం అందజేసిన కొమ్మారెడ్డి కిరణ్, టిడిపి నాయకులకు బాధితుడు ప్రసాద్ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, మేదర బజార్ నివాసి శిఖాకొల్లి పిచ్చయ్య గారి కుమారుడు రమేష్‌బాబు గారు సమాచారాన్ని అనుసరించి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ శిఖాకొల్లి రమేష్‌బాబు గారు ది. 06-04-2022న దస్తావేజు నెం. 7350/2022 తో కొంత ఆస్తిని కందుకూరి మాధవి గారి వద్ద నుండి కొనుగోలు చేసియున్నారు. సదరు కందుకూరి మాధవి గారి దస్తావేజుకు లింక్ దస్తావేజు నెం. 1733/1978, ది. 22-06-1978 కందుకూరి మరియమ్మ గారి పేరున గల ఒరిజినల్ దస్తావేజు, నా క్లయింట్ ది: 14-11-2025న నరసరావుపేట పట్టణం, మోర్ సెంటర్‌కు సమీపంలో గల జిరాక్స్ షాపుకు వెళుచుండగా, మార్గంమధ్యలో నా క్లయింట్ యొక్క ద్విచక్ర వాహనం యొక్క ట్యాంక్ కవర్ నుండి క్రింద పడిపోయినది. సదరు దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు:
1) షేక్. జమీర్ బాష, న్యాయవాది, సెల్ నెం:90320670798,
2) శిఖాకొల్లి రమేష్‌బాబు, సెల్ నెం:9014500999.

నోటీసు

మహారాజశ్రీ 6వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) గుంటూరు కోర్టులో ఓ.యస్.నెం. 292/2020

ఎదిరి
బ్యాంక్ ఆఫ్ బరోడా, గుంటూరు బ్రాంచి తరపున చీఫ్ మేనేజరు ....వాది

మరియు

కారుమూడి సుజాత మరియు ఇతరులు...ప్రతివాదులు

టు :
1. కారుమూడి సుజాత, భర్త: లేట్ సుబ్బారెడ్డి,
2. కారుమూడి రామకృష్ణారెడ్డి, తండ్రి : లేట్ సుబ్బారెడ్డి
1, 2 రెసిడెన్స్ : డోర్ నెం. 91-6-316, వార్డు నెంబర్ 26, ఎన్‌జిఓ కాలనీ, గుంటూరు సిటీ.

ఈ దావాలోని ప్రతివాదులైన మీ నుండి వాది బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు చేసుకొనుటకు వాది దావా దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ కాలయాపన చేయుటకు మీరు వాటిని తీసుకోనందున వాటిని మీ ఇంటి వాకిలికి అతికించినందున, శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ది. 03-12-2025కు వాయిదా వేసినారు. ఆ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 03-12-2025

ఎన్.దుర్గాప్రసాద్,
వాది తరపు న్యాయవాది

ఒరిజినల్ డికె పట్టా పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, ఇస్సపాలెం గ్రామం R/D No: 9-110 కు చెందిన కుంచాల జాలయ్య S/o సుబ్బారావు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా 1978 లో రెవెన్యూ అధికారులు యానాది కాలనీ సర్వే నెం.536 నందు ప్లాట్ నెం.22 గా 5 సెంట్ల నివేశన స్థలం ఇచ్చి డికె పట్టా మంజూరు చేసినారు. నాటి నుండి ఆ స్థలంలో రేకుల ఇళ్ళు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాను. కాగా ది.15-11-2025 న ఇంటి వద్ద నుండి బస్సులో వెళ్లి నరసరావుపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వైపు నడుచుకుంటూ వెళుతుండగా మార్గం మధ్యలో సదరు డికె పట్టా ఎక్కడో పడిపోయింది.ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ నందు లేదా సెల్ నెం.7815996035 నందు సంప్రదించగలరు. అట్లు కాకుండా సదరు డికె పట్టా ఎవరికైనా దొరికి దానిని దుర్వినియోగ పరిస్తే చట్ట ప్రకారం నేను తీసుకొను చర్యలకు బాద్యులగుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ప్రకటన

ఇందుమూలంగా మా క్లయింట్ గుంటూరుజిల్లా, గుంటూరు టౌన్, చంద్రమౌళినగర్ వాస్తవ్యులు పొట్లూరి శివప్రసాద్ గారి భార్య పొట్లూరి శైలజ గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా...

మా క్లయింట్ ది. 14-9-2016వ తేదీన పూసల వెంకటేశ్వరరావు గారి వద్ద కొనుగోలు చేసిన కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిష్టరు ఆఫీసు పమిడి ముక్కల మండలంలో మేడూరు గ్రామ పంచాయతీలోని రి.సర్వే నెం.619/9లో య 0-25 సెంట్ల భూమి విక్రయ దస్తావేజు వ్రాయించుకొని ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో 7249/2016 గా రిజిష్టరు కాబడిన దస్తావేజు మరియు ది. 14-9-2016వ తేదీన కాకర్ల వీర వెంకటేశ్వరరావు గారికి చెందిన కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు పమిడి ముక్కల మండలం, మేడూరు గ్రామ పంచాయతీలోని రీ సర్వే నెం.619/6లో 23 సెంట్ల భూమి యున్నది. సర్వే నెం. 619/9లో 26 సెంట్ల భూమిని కొనుగోలు చేసి ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో 7248/2016 గా రిజిష్టరు కాబడిన దస్తావేజులు రెండు మంగళగిరిలోని బస్టాండ్ దగ్గర గల జిరాక్స్ సెంటర్‌లో ది. 16-11-2025న జిరాక్స్ తీయించి బస్టాండు దగ్గర అన్నీ సరిగా వున్నాయని తనిఖీ చేయగా పై రెండు అనగా దస్తావేజు నెం. 7249/2016 మరియు 7248/2016 ఒరిజినల్ దస్తావేజులు ఎక్కడో పడిపోయినవి. మా క్లయింట్ ఎంతగా వెతికిననూ అవి కనపడలేదు.

సదరు పైన తెలిపిన దస్తావేజులు అనగా 7248/2016, 7249/2016 ఎవరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన వారికి అందజేయగలరు. అట్లు కాక ఏదైనా లావాదేవీలు నెరపిన యెడల మా క్లయింటుకు బాధ్యత లేదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

కూర్మాల దుర్గాప్రసాద్,
కూర్మాల బాలసాయి
న్యాయవాదులు,
పార్కురోడ్డు, మంగళగిరి.
సెల్ : 98481 48573

ఈ-క్రాప్, యాప్, కపాస్‌లో నమోదయ్యాకే పత్తి కొనుగోలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణం లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ కంపెనీలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ కెఎస్.చక్రవర్తి, ఎంపిడిఒ బి.శ్రీనివాసరెడ్డి సోమవారం సందర్శించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాళ్ రూ.8,110 చొప్పున కొటారని, దళారులను ఆశ్రయించకుండా నేరుగా సిసిఐ కేంద్రాల్లోని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. అధిక తేమ లేకుండా ఆరబెట్టుకోవాలని, ఇతర పదార్థాలు కలవకుండా, గుడ్డి ప్రత్తి, రంగు మారిన ప్రత్తి కాయలను వేరుచేసి శుభ్రమైన పత్తినే తెచ్చుకోవాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు సోమవారం నుండి శుక్రవారం వరకే కొనుగోలు చేస్తారనిఅన్నారు. మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ పత్తి రైతులు తమ గ్రామంలోని రైతుసేవ కేంద్రాన్ని సంప్రదించి గ్రామ వ్యవసాయ సహాయకులతో తమ వివరాలను సిఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలని, తర్వాత పంటను అమ్ముకోడానికి కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌లో తనకు ఇష్టమైన కొనుగోలు కేంద్రాన్ని (జిన్నింగ్ మిల్లు), పంటను తీసుకువచ్చే తేదీని ఎంపిక చేసుకోవాలని వివరించారు. ఈ-క్రాప్, సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లలో స్లాట్ బుకింగ్ అయిన రైతు తన ప్రత్తి పంట నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే సిసిఐ కొంటుందని స్పష్టం చేశారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

దుర్గి మండలం అడిగొప్పులలో ఏర్పాటు చేసిన లక్ష్మి నరసింహా జిన్నింగ్ మిల్స్‌ను, మాచర్ల మండలానికి సంబంధించిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ సెక్రెటరి, సూపర్ వైజర్‌తో కలసి మాచర్ల తహశీల్దార్ కిరణ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. పత్తి కొనుగోలు వివరాలు, తేమ శాతం కొలిచే మిషన్, మిల్లులో పత్తి నిల్వలు రికార్డులను పరిశీలించారు. సిసిఐ సిబ్బందితో, మార్కెటింగ్ సిబ్బందితో మిల్లు యాజమాన్యంతో మాట్లాడి పత్తి రైతులకు అసౌకర్యం కలగకుండా పంట కొనాలని సూచించారు.

ఆరోగ్య సేవా పథకం అమలులో అక్రమాలను సహించం

డిస్ట్రిక్ట్ డిసిప్లినరి కమిటి సమావేశంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేద ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య సేవా పథకం అమలులో అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్పష్టం చేశారు. ఈ మేరకు నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో డిస్ట్రిక్ట్ డిసిప్లినరి కమిటి సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో 40 ఫిర్యాదులను పథకం కో-ర్డినేటర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్‌కు, కమిటి సభ్యులుకు వివరించారు. డబ్బులు వసూలు చేసి తీరిగి వాపసు చేసిన హాస్పిటల్స్ మరోసారి ఇలా జరిగితే ఉపేక్షించేదిలేదని మందలించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పేషెంట్లకు బిల్లులు లేకుండా నగదు రహిత వైద్యం అందేలా ఆసుపత్రి యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు సిబ్బందికి మెమో జారీ చేయాలనీ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది హాస్పిటల్ యాజమాన్యం డబ్బులు వసూలు చేయకుండా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎం.ప్రసూనా, డాక్టర్ ఎం.విక్టర్ పాల్గొన్నారు.

పిల్లలు చూసుకోపోతే కోర్టుకు రండి..

వృద్ధుల పోషణ సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సులో జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

దేశం కోసం, కుటుంబం కోసం, ఎన్నో త్యాగాలు చేసిన తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ప్రశాంతంగా కుటుంబంతో గడపాల్సి ఉన్నా ప్రస్తుత కాలంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ ఆవేదన వెలిబుచ్చారు. మండలంలోని రాయవరంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007పై జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ అవగాహన కల్పించారు. పిల్లలున్నప్పటికీ చాలామంది వృద్ధులు నిరాదరణకు గురవుతూ మానసికంగా ఆవేదనకు గురవుతున్నారని, సరైన పోషణ, రక్షణ, నివాసం లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. ఎవరైనా తమ తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని చెప్పారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ పిల్లల

మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్

నిరాదరణకు గురైన వృద్ధులు తమ సమస్యలను గురజాలలోని ఆర్డీవో ఆఫీస్‌లో గల సీనియర్ సిటిజన్ క్రిమినల్ నందు విన్నపిచ్చుకుంటే సంబంధిత పిల్లలకు అధికారులు సమన్లు జారీ చేసి సమస్య పరిష్కారం చేస్తారని, తల్లిదండ్రులకు పోషణకు తగన ఆదేశాలు జారీ చేస్తారని వివరించారు. తల్లిదండ్రులు తమకు జరుగుబాటు లేనప్పుడు భరణం కేసులను మాచర్ల న్యాయస్థానంలో కూడా దాఖలు చేసుకోవచ్చని అన్నారు. అవసరమైన న్యాయ సహాయం మండల న్యాయ సేవా కమిటీ అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.రమేష్‌బాబు, ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది ఇ.వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ ఫణికుమార్, రూరల్ ఎస్సై సంధ్యారాణి, సర్పంచ్ పి.వెంకట్ కుమారి పాల్గొన్నారు.

కొమెరపూడి వాసికి డాక్టరేట్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన దివ్వెల సత్యనారాయణకు డాక్టరేట్ లభించింది. సత్యనారాయణ ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇ.సి.ఇ విభాగాధిపతిగా పని చేసూ జె.ఎస్ యూనివర్సిటీ (ఫిరోజాబాద్) నుంచి పి.హెచ్‌డి పట్టా సాధించారు. సత్యనారాయణ ఇ.సి.ఇ విభాగంలో బోధన, పర్యవేక్షణ, ప్రాజెక్టు మార్గదర్శనం, ప్రయోగశాల అభివృద్ధి వంటి రంగాల్లో నిరంతరం నాణ్యతను చూపుతూ పనిచేశారు. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంచడంలో ఆయన చేసిన కృషిని, నిర్వహణను జె.ఎస్ యూనివర్సిటీ ప్రత్యేకంగా గుర్తించింది. ఆయన్ను కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, కొమెరపూడి గ్రామస్తులు, సత్తెనపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అభినందించారు.

కరాటేలో పతకాలు సాధించిన వారికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

దేశంలోని 9 రాష్ట్రాల వారితో జరిగిన పోటీల్లో సత్తెనపల్లికి చెందిన కరాటే విద్యార్థులు తలపడి పతకాలు సాధించి సత్తెనపల్లికి సోమవారం తిరిగి వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. ఈ నెల 15,16 తేదీల్లో హైదారాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఎస్ఎస్ఎన్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, రాష్ట్రాలు పాల్గొన్నాయి. ఇందులో భాగంగా సత్తెనపల్లికి చెందిన విద్యార్థులు 10 మంది పోటీల్లో తలబడి 9 మంది రికార్డు స్థాయిలో విజయం సాధించారు. వీరికి విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు సత్తెనపల్లి రైల్వే స్టేషన్ వద్ద పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రదర్శనగా రైల్వే స్టేషన్ వద్ద నుండి గడియస్తంభం మీదుగా, పోలేరమ్మ గుడి మీదుగా కొత్తపేట మాలక్షమ్మ చెట్టు వద్ద కరాటే ఇన్‌స్టిట్యూట్ వద్దకు చేరుకున్నారు. ఆర్గనైజర్ ఎ.వీరబ్రహ్మం, సెన్ సాయ్ ఎ.రాంబాబు, ఎ.రామయ్య మాట్లాడుతూ సత్తెనపల్లి విద్యార్థులు ఇకమీదట జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పతకాలు సాధించిన వారు...

సబ్ జూనియర్ కేటగిరి కటా విభాగంలో బంగారు పతకాలను బి.టిష్యంత్, ఎల్.గేష్ణు, ఎల్.కిరీట్, ఎంవి.బాలాజీ, కె.తేజ్ ప్రకాష్, బి.అక్షయరెడ్డి సాధించగా, బి.సత్యనారాయణ రజత పతకం, బాలిక కాడెట్ కటా విభాగంలో టి.నికిత కాంస్య పథకం, అండర్-2 'బాలుర కటా విభాగంలో డి.ఎంఎస్.రామబ్రహ్మాచారి రజత పతకాన్ని సాధించారు.

బస్సుల కోసం సందర్శకుల అవస్థలు

ప్రజాశక్తి - అమరావతి

కార్తీక మాసం ఆఖరు సోమవారం కావడంతో అమరావతికి సందర్శకులు పోటెత్తారు. అయితే వీరికి సరిపడా బస్సులను సకాలంలో నడపడంలో ఆర్టీసీ విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. పంచారామాల్లో అమరావతి ఒకటైనా, ప్రతిఏటా వేల సంఖ్యలో సందర్శకులు వస్తారని తెలిసినా అందుకు తగ్గట్టుగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల అవస్థలు వర్ణానాతీతం. ఈ క్రమంలో కొంతమంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి అధికంగా డబ్బులు చెల్లించి ప్రయాణించాల్సి వచ్చింది.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-దాచేపల్లి

స్థానిక ఏపి మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సోమవారం సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల హాజరు పట్టీలను తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఆర్‌డిఒ మురళి కృష్ణ, తహశీల్దార్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవికుమార్ ఉన్నారు.

టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం

గురజాల నియోజకవర్గాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. నారాయణపురంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కృష్ణానది తీరం వెంబడి వున్న చారిత్రక దేవాలయాలైన దైద, గుత్తికొండ బిలాలను ప్రత్యేక ఆకర్షణలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. దేవాలయాల అభివృద్ధికి దేవాదయశాఖ మంత్రులను ఆహ్వానించి అధిక నిధులు రాబడతామన్నారు. కార్యాక్రమంలో టిడిపి నాయకులు టి.శ్రీనివాసరావు, ఎ.బాలయ్య, ఎన్.పుల్లయ్య, బి.భారతిచంద్రశేఖర్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో రేపు ఐక్యతా ర్యాలీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు-క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు ఆధ్వర్యంలో నరసరావుపేటలో బుధవారం ఐక్యతా ర్యాలీ నిర్వహించన్నట్లు పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి మురళి తెలిపారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 150 యూనిటీ మార్చ్ ఉంటుందని, విద్యార్థులు, యువత చురుగ్గా పాల్గొనాలని కోరారు. మై భారత్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణం వద్ద నుండి శివుడు బొమ్మ సెంటర్ మీదుగా తిరిగి మళ్ళీ ఎస్ఎస్ఎన్ కళాశాల వరకూ మార్చ్ ఉంటుందని చెప్పారు.

ఇంటి స్థలమున్నవారికి ఇళ్ల మంజూరు

ప్రజాశక్తి - రెంటచింతల

ఇంటి స్థలాలున్న వారికి పక్కా గృహాలను మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు చెప్పారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సెంటున్నర స్థలం ఉన్న పేద దంపతులు తమ ఆధార్ కార్డు నంబర్లు, బ్యాంక్ ఎకౌంట్, రేషన్ కార్డు జిరాక్స్, ఆదాయ, నివాస, సామాజిక తరగతి ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికి 754 దరఖాస్తులొచ్చాయన్నారు. పీఎంఏవై కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.80 లక్షలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

23, 24 తేదీలలో తాడేపల్లిలో నిర్వహించే

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

దుగ్గిరాలలో జెండా ఆవిష్కరిస్తున్న దండా లక్ష్మీనారాయణ, తాడుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి దుగ్గిరాల

జిల్లాస్థాయి సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక ముర్తుజా నగర్ లోని షాది ఖానాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మహాసభలు ఈనెల 23, 24 తేదీలలో తాడేపల్లిలో జరుగుతన్నాయని, అన్ని వర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. స్కీం వర్కర్ల జీతాలు పెంచుతామని ఎన్నికలకు ముందు పాదయాత్రలో నారా లోకేష్ వాగ్దానం చేసి ఉన్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కోరారు. భావన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధ రిస్తామన్నారు కానీ పునరుద్ధరించ లేదు బోర్డును పునరుద్ధరించి ప్రమాదాల బారినపడిన వారి కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. వేగంగా పెరుగుతున్న నిర్మాణ రంగంలో ప్రమాదాలు కూడా ఎక్కువగానే ఉన్నాయని భవన నిర్మాణ కార్మికులకు రక్షణ సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. జిల్లాలో 9225 పెండింగ్ క్లైమ్‌లో ఉన్నాయి వివిధ రంగాలకు సంబంధించిన కార్మికులకు చెందిన 15 కోట్ల నిధులు ఉన్నాయి అవి విడుదల చేయాలని కోరారు. ప్రైవేట్ రంగానికి పనిగంటలు తగ్గించాలన్నారు. కార్యక్రమం ప్రారంభంలో సిఐటియు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జెట్టి బాలరాజు, వై.స్టాలిన్, వై.బ్రహ్మేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, సి హెచ్.శ్రీనివాసరావు, కోటి యాదవ్, మౌనిక, సలీం, బాషా, జకరయ్య శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

సిఐటియు గుంటూరు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం తాడేపల్లి పట్టణం లోని మున్సిపల్ కార్మికుల మత్సర పాయింట్ల వద్ద ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ ఈనెల 23,24 తేదీల్లో తాడేపల్లిలో జరిగే మహాసభలకు, మొదటి రోజు జరిగే ర్యాలీకి కుటుంబాలతో తరలి రావాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరిశుధ్య కార్మికులకు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కొబ్బరినూనె, సబ్బులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 23వ తేదీన తాడేపల్లిలో జరిగే కార్మిక ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కార్మికుల హక్కుల కోసం జరిగే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాబ్జి, సంతోషం, అనూష, సువార్త, వెంగమ్మ, రాంబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న శివ నాగేశ్వరరావు, తదితరులు

పాఠశాలలో వంటగదికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని వరగాని గ్రామంలో సోమవారం ఎంపీపీఎస్ వరగాని మోడల్ ప్రైమరీ స్కూల్ లో వంటగది నిర్మాణానికి టిడిపి జిల్లా నాయకులు, గ్రామ నివాసి దాత చెన్నుపాటి శివనాగేశ్వరావు భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి 1. సిహెచ్ రమేష్ బాబు, ఎంఈఓ 2. పోపూరి జాకబ్‌లు మాట్లాడుతూ వంటగది నిర్మాణానికి చేపట్టేందుకు అయ్యే ఖర్చును పూర్తిగా తానే భరిస్తానని శివ నాగేశ్వరావు ప్రకటించడం హర్షనీయమని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ఇలాంటి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా తమ పాఠశాలల అభివృద్ధికి ఆయా గ్రామాల దాతలు సహకారం తీసుకోవడం మంచి సాంప్రదాయం అన్నారు. ఈ సందర్భంగా దాత శివ నాగేశ్వరరావుకు పాఠశాల హెచ్.ఎమ్ ఎల్ రామారావు కఅతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నపర్రు జడ్.పి. స్కూల్ హెచ్ఎం అజరయ్య, టిడిపి నాయకులు బండారు రాంబాబు, నూతి పూర్ణయ్య, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కొరివి సంతోషం, ఉపాధ్యాయులు కె.అరుణ, ఆర్.ధనలక్ష్మి, వై.శ్రీనివాసరెడ్డి, డి.సుధారాణి, సిఆర్‌పి రామారావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌రావు కాలనీ వాసులకు న్యాయం చేయాలి

ఎన్నికల హామీ మేరకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి కమిషనర్‌కు వినతి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కెఎల్‌రావు కాలనీ వాసులు

ప్రజాశక్తి - మంగళగిరి

తొలగించిన ఇళ్ల స్థానంలో తాడేపల్లి కెఎల్ రావు కాలనీ వాసులకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని సోమవారం కమిషనర్‌కు స్థానికులు, రాజకీయ పార్టీల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఐరన్ బ్రిడ్జి నిర్మాణం కోసం 40 ఏళ్లుగా నివసిస్తున్న వారి ఇళ్లను తొలగించడం అన్యాయమని విన్నవించారు. తమంతా విజయవాడలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఉన్నపళంగా ఇల్లు తొలగిస్తే ఎలా బతకాలని వేడుకొంటున్నారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు డి.శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ పేదల ఇళ్లను తొలగించడం దారుణమని అన్నారు. తొలగించిన పేద కుటుంబాలకు ప్రకాష్ నగర్, ఆత్మకూరు గ్రామ పరిధిలో ఉన్న స్థలాల్లో స్థలం ఇస్తామని అధికారులు చెప్పడం సబబు కాదని అన్నారు. ఒక ప్రాంతంలో 66 గజాలు, మరొక ప్రాంతంలో 72 గజాలు ఇస్తామంటున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కూటమి నాయకులు రెండు సెంట్లు పేదలకు ఇళ్ల స్థలం ఇస్తామని చెప్పారని, ఆ మేరకు స్థలం ఇచ్చి, ఇల్లు తొలగించిన అందుకు నష్టపరిహారం, రుణం సౌకర్యం కల్పించాలని కోరారు. సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కే ఎల్ రావు కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు అన్యాయం చేయకుండా చూడాలని కోరారు. తాడేపల్లి మండలం వైసిపి పార్టీ అధ్యక్షులు డి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నష్టం పరిహారంతో పాటు, రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని అన్నారు. సి ఆర్ డి ఏ పరిధిలో ఉన్న భూముల్లో కేఎల్ రావు కాలనీ పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది బాధిత కుటుంబాలు మాట్లాడుతూ ఉన్నపళంగా ఇల్లు తొలగిస్తే ఎలా అని ప్రశ్నించారు. నెల రోజుల నుండి అడుగుతున్నారని, అయితే తమకు బతుకు జీవనం సాగే విధంగా ఈ ప్రాంతంలో స్థలం ఇవ్వాలని కోరారు. దూర ప్రాంతాలకు వెళితే జీవనం సాగించడం కష్టమవుతుందని వాపోయారు. ఓట్లప్పుడు చెప్పిన మాటలకు, ఇప్పుడు చెబుతున్న కూటమ నాయకుల మాటలకు వ్యత్యాసం చాలా ఉందని అన్నారు. పేదల ఇల్లు తొలగించడం లేదని, ఎక్కడ ఇల్లు వేసుకొని నివాసముంటున్న ప్రాంతంలోనే ఇళ్ల పట్టాలు ఇస్తామని మంత్రి నారా లోకేష్ శిలాఫలకం కూడా వేయడం జరిగిందని అన్నారు. ఆ మేరకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.విజయభాస్కరరెడ్డి, కె.రామకృష్ణ, బర్నబాసు, సిపిఐ నాయకులు టి.వెంకటయ్య, వైసీపీ నాయకులు సిహెచ్.మధు శ్రీనివాస్, కాలనీవాసులు ఎం.ప్రమీల, టి శివ పార్వతి, ఎం అనసూయ, పి రిజ్వానా, జి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్, ఖోఖో పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు

ఫార్మసీ కళాశాలలో నేషనల్ ఫార్మసీ వీక్ సెలబ్రేషన్స్

పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సూచన మేరకు ప్రతి సంవత్సరం నిర్వహించే నేషనల్ ఫార్మసీ వీక్ సెలబ్రేషన్ - ఫార్మసిస్ట్ యాజ్ ఎడ్వకేట్స్ ఆఫ్ వాక్సినేషన్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం ప్రారంభించారు. సెలబ్రేషన్‌లో భాగంగా త్రో బాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ తేజోమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థినీ విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి అకడమిక్స్‌లో మరింతగా రాణించడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ వారం అంతా రకరకాల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ షేక్ డాక్టర్ షేక్.మస్తానమ్మ, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.విజయ్ కిషోర్, దివ్య భార్గవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విజె డిగ్రీ కళాశాల విద్యార్థినులు

బాలికల విద్యతో ప్రయోజనాలు

ప్రజాశక్తి - మంగళగిరి

“ఆడపిల్లల విద్య ఆవశ్యకత దాని యొక్క ప్రయోజనాల”పై స్థానిక విజె డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విజె కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నేతృత్వంలో రెండు రోజులు నుంచి ఆత్మకూరు గ్రామంలో విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వల్లభనేని వాణి మాట్లాడుతూ పూర్వకాలంలో స్త్రీవిద్య ఎంత నిరాదరణకు గురైందో వివరిస్తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలంగా భారతదేశంలో మహిళా విద్యకు ప్రత్యేక ప్రోత్సాహం లభించిందన్నారు. మహిళలు మగవారితో పోటీగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. మారుతున్న సమాజ స్థితిగతులను మహిళలు అర్థం చేసుకొని ముఖ్యంగా విద్యార్థులు అంకితభావంతో కష్టపడి చదివి నేటి సమాజంలో ఉన్నటువంటి అసమానతలు తొలగించి స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఈ సేవా కార్యక్రమాలు అలవర్చుకొని సామాజిక సేవా దృక్పదాన్ని కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోక కోలా సిబ్బందికి సూచనలు ఇస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆత్మకూరు కోక కోలా ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు భద్రత సమస్యలు అధికమవడంతో పోలీసులు సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. వాహనాలు, లారీలు రహదారి ఇరువైపులా నిర్లక్ష్యంగా పార్క్ చేయడంతో స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.వి.బ్రహ్మంతో కలసి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ సోమవారం కోకో కోల ఫ్యాక్టరీ సెక్యూరిటీ సిబ్బందితో సమావేశమై తగు సూచనలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపే వారిపై మోటార్ వాహన చట్టం కింద చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వాలీబాల్ పోటీలకు వేజండ్ల విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి - చేబ్రోలు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వేజెండ్ల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధాన ఉపాధ్యాయులు కొల్లి గౌరీశ్వరి దేవి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేజండ్లకు చెందిన యంపరాల నందిని , జోగిపర్తి నాగూర్‌బి, అన్నం చందన, షేక్ రిజ్వాన్ ఎంపికైన వారిలో ఉన్నారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా (ఎస్ జి ఎఫ్) స్కూల్ గేమ్స్ అండర్ 14 బాల బాలికల వాలీబాల్ జట్ల ఎంపిక పోటీలలో క్రీడా నైపుణ్యంతో విజయం సాధించారని అన్నారు. వీరు ఈనెల 22 నుండి 24 వరకు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 14 స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాలను, విద్యార్థులను గ్రామ పెద్దలు అభినందించారు.



డాక్టర్ బెజ్జంకిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

డాక్టర్ బెజ్జంకికి స్మారక పురస్కారం, బిరుదు ప్రదానం

ప్రజాశక్తి - మాచర్ల

ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖవారు నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న 'సాహితీ సుత్రామ రాపాక ఏకాంబరాచార్య' జయంతి సందర్భంగా గుడివాడ పట్టణంలో ఏర్పాటు చేసిన 85వ జయంతి వేడుకలలో మాచర్ల పట్టణానికి డాక్టర్ బెజ్జంకికి 'సాహితీసుత్ర రాపాక ఏకాంబరాచార్య' స్మారక సాహితీ పురస్కారం, 'విశ్వసాహితీ భూషణ' బిరుదు ప్రదానం చేశారు. కవి, రచయిత డాక్టర్ బెజ్జంకి రాసిన పుస్తకాల గొప్పతనాన్ని గూర్చి వక్తలు కొనియాడారు. గొప్పసాహితీ వేత్త పేరున స్మారకపురస్కారం ఇచ్చినందుకు అద్యక్షులు చింతలూరి సత్యనారాయణ వారి కమిటీకి డాక్టర్ బెజ్జంకి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు కవులు, రచయితలు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న పొందూరి రామారావు, వెంకటరమణమ్మ

నిత్యాన్నదానానికి వితరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన కార్యక్రమం కోసం నరసరావుపేటకు చెందిన పొందూరి సాంబశివరావు, పొందూరి రామారావు, పొందూరి వెంకట రమణమ్మ రూ 2.11 లక్షలు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమక్షంలో, ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్ర శేఖర్‌కు అందజేశారు. దాతలకు ఎమ్మెల్యే, ఆలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ కావూరి శ్రీనివాసరావు, నాయకులు బ్రహ్మయ్య, జాష్టిబాబు, ఈదర శ్రీనివాసరావు, హనుమంతరావు పాల్గొన్నారు.

న్యాయవాదులతో ఎమ్మెల్యే అరవిందబాబు

అడ్వకేట్ డెత్ బెనిఫిట్స్ కింద నిధులు విడుదల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి న్యాయవాదుల సహకారం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడ్వకేట్ డెత్ బెనిఫిట్స్ కింద రూ.46 కోట్లు విడుదల చేసిన సందర్భంగా సోమవారం నరసరావు పేట జిల్లా కోర్టు వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి న్యాయవాదులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ అనారోగ్యంతో న్యాయవాదులు చనిపోతే వారి కుటుంబానికి రూ.4 లక్షలు అంద జేస్తా రని తెలిపారు. వృత్తిలో ఉంటూ చనిపోయిన వారికి, మెడికల్ క్లెయిమ్ చేసిన న్యాయవాదులకు 2020 నుండి బిల్లులు పెండింగులో ఉన్నాయన్నారు.

వృద్ధురాలి సమస్యను వింటున్న కలెక్టర్

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టండి
జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 135 అర్జీదారు లను కలెక్టర్ కృతిక శుక్లా అర్జీలను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కా రానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల అధికారులు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయాశాఖల పరిధిలో పిజి ఆర్ ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడా లని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికా రులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలన్నారు.

రేపు ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు : కలెక్టర్

నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని ఎస్ ఎస్ఎన్ కళాశాలలో బుధవారం ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ కతిక శుక్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 ఏళ్ల నుంచి 20ఏళ్ల యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర సాయుధ బలగాలలో జిల్లా యువత మరింత ఎక్కువ మంది ఉపాధి పొందేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మాట్లాడుతున్న వంకదారి సుబ్బరత్నమ్మ

ముప్పాళ్ళ గ్రంథాలయం తనిఖీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ శాఖ గ్రంథాలయాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని పుస్తక పఠనం ద్వారా పొందే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విజ్ఞానాన్ని పెంచే అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని గ్రంథాలయాల సందర్శన అలవాటుగా మార్చుకోవా లన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయిత సందేశాలు, తెలుగు కవుల చిత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకులు ఎస్.నాగలక్ష్మి, గంటా శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం ప్రసాద్, ఉపాధ్యా యులు జి రవి, గ్రామస్తులు కె హనుమయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధరించండి
హక్కులు డిమాండ్ల సాధనకు ఈనెల 20న ధర్నా
సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ముల సురేష్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమపథకాలను పునరుద్ధనించాలని ల్నాడు భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ముల సురేష్ అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు ఈ నెల 20న నరసరావుపేట గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాలో భవన, ఇతర నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ మల్లమ్మ సెంటర్ కార్మికుల అడ్డాలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. సురేష్ మాట్లాడుతూ కార్మికులకు వైసిపి తీరని ద్రోహం చేసిందని అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు పునరుద్ధరించి చట్ట ప్రకారం అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన టిడిపి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా హామీ అమలు చేయకుండా మోసం చేసిందని మండిపడ్డారు. సంక్షేమ పథకాల విషయమై కార్మిక శాఖ మంత్రిని సంఘం రాష్ట్ర నాయకులు కలిసిన సందర్భంలో మీ ఓట్లతో గెలిచాం, మీరు లేకుంటే కూటమి లేదంటూ పొగడ్తలు తప్పితే పథకం అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. చనిపోయిన భవన నిర్మాణ కార్మికులకు, వివాహం, ప్రసవం సందర్భాలలో

కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న కార్మికులు

కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అమలు జరగుతున్నట్లుగానే మన రాష్ట్రంలో కూడా అమలయ్యాయని గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆపివేస్తూ మెమో ఇచ్చి కార్మికులకు తీరని ద్రోహం చేసిందన్నారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలు తమ రాష్ట్రంలోని భవన కార్మికులకు పథకాలు అమలు చేస్తూనే కొత్త పథకాలు ప్రారంభించాయని రూ.5 లక్షలుగా ఉన్న ప్రమాదం భీమాను రూ 10లక్షలకు పెంచి తమిళనాడు, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేస్తున్నా యన్నారు. పిల్లలకు స్కాలర్ షిప్, కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు వంటి సదుపాయాలు కల్పిస్తున్నాయి.కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని పోరాడి సాధించుకున్న స్ఫూర్తితో సంక్షేమ పథకాల అమలుకు కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పటాన్ మస్తాన్వలి, దార్ల ఫ్రాన్సిస్, శ్రీను పాల్గొన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-ఈపూరు

చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని బాలల సంరక్షణ అధికారిని కే శైలజ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా సోమవారం ఆమె అవగాహన కల్పించారు. శైలజ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి అంకిత భావంతో మెలగాలన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలకు, గ్రూపులకు దూరంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, బాలల భిక్షాటన, బాలలచే వెట్టి చాకిరి, బాలల హక్కులు హరించటం చట్టరీత్యా నేరమని అత్యవసర సమయా ల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కె రాజ్యలక్ష్మి, వి.శ్రీదేవి, షేక్‌మస్తాన్ బి.ఆర్ పద్మజారాణి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో పోటెత్తిన కృష్ణానదీ తీరం

ప్రజాశక్తి - రెంటచింతల

కష్ణానది ఒడ్డున ఉన్న సత్రశాల ప్రజలతో పోటెత్తింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పల్నాడు ప్రాంతం నుంచే కాకుండా అనేక ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. సూర్యోదయానికి ముందుగానే పవిత్ర స్నానమాచరించి శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దర్శనానికి బారులు తీరారు. గోలి గ్రామసర్పంచ్ ఎం.చంద్రనాయుడు, ప్రభావతి, మిరియాల సుబ్బారావు స్రవంతి 2600 మందికి అన్నదానం చేసినట్లు ఎండోమెంట్ ఈవో గాదే రామిరెడ్డి.

కోలాటం వేస్తున్న గోలి గ్రామ భజన బృందం

ట్రస్టుర్డు చైర్మన్ జీవీ శివయ్య చెప్పారు. గోలి గ్రామానికి చెందిన వారు కోలాటం ప్రదర్శించగా పశర్లపాడుకు చెందిన వాలంటీర్లు సేవ చేశారు.

పుస్తకపఠనంతో విజ్ఞానం పెంపు

పజాశక్తి - క్రోసూరు

క్రోసూరు శాఖ గ్రంథాలయాన్ని సోమవారం అధికారిని వీరాంజమ్మ పర్యవేక్షించారు. కవులు వారి రచయితలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు జి.పద్మావతి మాట్లాడుతూ పుస్తక జ్ఞానం తోపాటు లోకజ్ఞానం పొందాలంటే గ్రంథాలయాలు ద్వారా సాధ్యమవుతుంది అని అన్నారు. అనంతరం విద్యార్థులకు నీతి పద్యాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజ్ఞానం వినోదం ఉల్లాసమైన శక్తివంచన లేకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలి అంటే చదువు ఆయుధం లాంటిదని అన్నారు. చదువు అభ్యసించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే ఘనత దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ప్రణాళికాబద్ధంగా సాధించుకోవాలని పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు అన్నారు. సోమవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనంను గ్రంథాలయ అధికారి మహమ్మద్ అలీ స్థానిక లైబ్రరీలో నిర్వహించారు. ప్రజాకవి దర్శి శేషారావు మాట్లాడుతూ రోజూ పుస్తక పఠనం చేస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని గ్రంథాలయాల్లో చరిత్ర ఆర్థిక సామాజిక రాజకీయ పుస్తకాలు ఉన్నాయన్నారు. వాటిని చదవటం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చు అన్నారు. పెదకూరపాడు జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ మాట్లాడుతూ పుస్తక పఠనం చేయడం ద్వారా రీడింగ్ స్కిల్ అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రస్తుత కాల పరిస్థితుల ప్రకారం రైతులందరూ రసాయనాలు వీడి ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండి, పెట్టుబడి తగ్గి రైతుకు ఆదాయం వస్తుందని క్రోసూర్ డివిజన్ జయలక్ష్మి అన్నారు. సోమవారం క్రోసూరు వెలుగు కార్యాలయంలో క్రోసూరు, అచ్చంపేట, అమరావతి మండలాల్లో పని చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రతి రైతును వారి పొలంలో రాజీలేని సూత్రాలను పాటించే విధంగా సిబ్బంది పని చేయాలని, సిబ్బంది ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్‌ను సాగు చేయాలని అన్నారు. ఆర్డీఎస్, ఎస్‌టిఎస్ కిట్లను తయారు చేయాలని తెలిపారు. ఎఫ్‌ఎండిలు శ్రీనివాసరెడ్డి, పగిడిరాజు, శ్రీనివాస్‌రెడ్డి, డిజిటల్‌ఎల్టు కృష్ణవేణి, ప్రకృతివ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

శాంతి కాలనీలో భోజనం పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెడితే అదే మహాభాగ్యమని, పేదవారికి అన్నదానం చేస్తే భగవంతు నికి సేవ చేసినట్లేనని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పెదకూరపాడులోని అంకమ్మ తల్లి దేవాలయంలో జరిగిన వనభోజనాల్లో ఆహారం మిగిలిన విషయాన్ని ఆలయ కమిటీ ప్రతినిధి కర్ణం శ్రీను జన చైతన్య సమితి బృందానికి తెలుపడంతో వారు మండలంలోని 75 తాళ్లూరు శాంతి కాలనీకి తీసుకువెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు ప్రతినిధులు చిమిలి అశోక్, బెజ్జం నాగేశ్వరరావు, షేక్ అన్వర్ ఉన్నారు.

పేదరికంతో చదువు ఆగిపోకూడదు

ప్రజాశక్తి - మాచర్ల

ఆర్థిక, మౌలిక వసతులు లేక విద్యార్థుల చదువులు ఆగిపోకూడదని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఫౌండర్ చాంద్ పాష అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్టీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా విద్యార్థుల మిడ్ డే మీల్స్ కొరకు నిర్మించిన మినీ డైనింగ్ హాల్‌ను సంస్థ ఫౌండర్ డైరెక్టర్ షేక్ చాంద్ పాష ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పాఠ శాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం చాంద్ పాష, మండల విద్యాశాఖాధికారులు కోట్ల కోటేశ్వరరావు, అల్లిసురేష్, సంస్థ ఎపి కో ఆర్డినేటర్ తాటి భాస్కర్ బాబును పాఠశాల తరపున సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రసాద్, సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ జె.గంగాధరబాబు, ఉపాధ్యాయులు తాటి రాజశేఖర్, బిఎం.శాస్త్రి, ఇ. చిన్ని, ప్రకాష్, ఎస్ఎంసి చైర్మన్ నీలిమ పాల్గొన్నారు.

స్మార్ట్ విద్యుత్ మీటర్లను అడ్డుకున్న సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని వీవర్స్ కాలనీలో విద్యుత్ సిబ్బంది ఇళ్లకు బిగిస్తున్న స్మార్ట్ విద్యుత్ మీటర్లను సిపిఎం నాయకులు సోమవారం అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో బిగిస్తుండగా విషయం తెలిసినా సిపిఎం నాయకులు పి.బాలకృష్ణ, టి.హేమసుందరరావు ఆ ప్రాంతానికి చేరుకొని అడ్డుకున్నారు. దీంతో సిబ్బంది వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి.బాలకృష్ణ మాట్లాడుతూ స్మార్ట్ విద్యుత్ మీటర్లను అనుమతి లేకుండా బిగిస్తే విద్యుత్ వినియోగ దారులు అడ్డగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ విద్యుత్ మీటర్ల వలన విద్యుత్ చార్జీలు పెరుగుతాయని అన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని కాజ గ్రామంలో సిఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు బాధితులకు సోమవారం అందజేశారు. గ్రామానికికి చెందిన సువర్ణగంటి నాగేశ్వరరావుకి మంజూరైన రూ.54,955లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ చెక్కును అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, పిఏసిఎస్ చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కమళ్ళ విక్రమ్ బాబు, గుంటూరు ఛానల్ చైర్మన్ మాణిక్యాల రవి, మండల కార్యదర్శి చింకా కోటేశ్వరరావు, గ్రామ సెక్రటరీ అర్థల గోపి రాజు, గోగుల సురేష్ కుమార్, దొడ్డక గంగరాజు, ఆర్ల పున్నయ్య, మొద్దుల శ్రీకాంత్, మాణిక్యాల గోపి కృష్ణ, కుక్కమళ్ళ సునీల్, పల్లబోతుల శివసాయి కుమార్ ఉన్నారు. నూతక్కిలో చెక్కును టీడీపీ నాయకులు స్వయంగా భాదితుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వివిఎస్ఎల్ఎన్ ప్రసాద్, వల్లూరు వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి రవీంద్రారెడ్డి, గుర్రపుశాల శ్రీనివాసరావు, నాయుడు తిరుమలరావు, గుంటూరు సుధీర్, మొక్కపాటి మహేష్, కంచర్ల ధనుంజయరావు, కంచర్ల రమేష్, జాల రమేష్, సయ్యద్ జాఫర్, సయ్యద్ కరిముల్లా, ముజీబ్, సుభాని, రాచర్ల వెంకట సురేష్, మారెళ్ల చైతన్య తదితరులు ఉన్నారు.

ఎంపి దంపతులను సన్మానిస్తున్న ఉప కమిషనర్ లీలాకుమార్

మల్లేశ్వరిని సేవలో ఎంపి కేసినేని దంపతులు

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని ఎంపి కేసినేని చిన్ని దంపతులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్ని దంపతులను ఆలయ ఉప కమిషనర్ లీలాకుమార్ సన్మానించారు. కార్తీక మాస చివరి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ పారిశుధ్యం,త్రాగునీరు, భక్తుల దీపారాధన, క్యూ లైన్లు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలపై అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు, సబ్ కలెక్టర్ సంజన సింహా ప్రజల సమస్యలపై సోమవారం అర్జీలు స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి కొత్తగా సైడ్ కాలువలు నిర్మించాలని, గుంతల మయంగా ఉన్న రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, కొత్తగా పైపులైను నిర్మాణం చేసి కుళాయిలు ఏర్పాటు చేయాలని, అమరావతి కాలనీలో ప్లే గ్రౌండ్ కు స్థలం కేటాయించాలని, అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో సర్వే కోరుతూ అర్జీ దాఖలైనట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ, మెప్మా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌లోను తనిఖీ చేసిన కేంద్ర బృందం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక రత్నాల చెరువులోని కొప్పురావుకాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందం సోమవారం తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో 12 రకాల డిపార్ట్మెంట్‌లు అందిస్తున్న సేవలు జాతీయ నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ఉన్నాయా లేదా అని బృందం తనిఖీ చేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ భారత్‌లు ఆరోగ్య కేంద్రం నందు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అన్ని డిపార్ట్మెంట్ వారు స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అందించే సేవలను ప్రదర్శించారు. సందర్శించిన అధికార బృందం ఈ జాతీయ ఆరోగ్య కార్యక్రమం కింద ప్రజలకు అందిస్తున్న సేవలు, సమాజంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన, ఆరోగ్య ఫలితాలు గురించి వివరంగా అడిగి తెలుసుకుని సంతృప్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో

అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కేంద్రం

రాష్ట్ర, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్టణ పరిధిలో ఉన్న ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్లో వేసే జొన్న, మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లును తీసుకొని జాగ్రత్త చేసుకోవాలని తెలిపారు. విత్తన దుకాణాలు వ్యాపారులు ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి విత్తనాలు అమ్మినట్లయితే

విత్తన దుకాణాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

వివా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెదకాకాని

సీబీఎస్ఈ రీజినల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని నంబూరు వివా ది స్కూల్ వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహాదేవ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. మహాదేవ్ మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీల్లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో విజ్ఞాన్ స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్‌లో రీజియనల్ సైన్స్ ఎగ్జిబిషన్ జరిగిందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో వివా విద్యార్థులు బండి మిత్రశ్రీ, అక్కినేని రన్విత రూపొందించిన "స్మార్ట్ సెల్ఫ్ క్లీనింగ్ యూరినల్ సిస్టమ్ యూజింగ్ ఫోటో కేటాలసిస్ ఫర్ సస్టైనబుల్ శానిటేషన్" ప్రాజెక్ట్ గ్రీన్ ఎనర్జీ విభాగంలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. అనంతరం మిత్రశ్రీ, రన్వితను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, డైరెక్టర్ ఎల్టి కమాండర్ కె.ఎస్ రావు. ప్రిన్సిపాల్ సి.హెచ్ సరళ, ప్రాజెక్ట్ మెంటర్ వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు : డిఎస్‌పి

పరిశీలిస్తున్న డిఎస్‌పి, సిఐలు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను డిఎస్‌పి బి.జనార్ధన్‌రావు సోమవారం పరిశీలించారు. ఆయన వెంట పోలీసులు, ఆర్ అండ్ బి, రవాణా శాఖ అధికారులు ఉన్నారు. స్థానిక చెంచుపేట లోని ఉమేష్ చంద్ర విగ్రహం సమీపంలో, అలాగే ఎన్‌విఆర్ బ్రిడ్జి దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. డిఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తించిన ప్రాంతాలలో హెచ్చరికలతో కూడిన బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ ఎస సాంబశివరావు, ఎంవిఐ టి.రాఘవరావు, ఆర్ అండ్ బి ఎఇ నరసింహారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వారోత్సవాలో పాల్గొన్న అరవింద హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తెనాలిలో జరిగిన కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులు

అరవిందలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మండలంలోని కుంచనపల్లి అరవింద సీబీఎస్ఈ హైస్కూల్లో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అరవింద హైస్కూల్ లైబ్రేరియన్ ఎ.రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరవింద హైస్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలలో కవి సమ్మేళనం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఇన్‌చార్జి లైబ్రేరియన్ ఎస్.లావణ్య సుధ అధ్యక్షతన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత లక్కరాజు లక్ష్మణరావు "విద్యాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర"పై కవి సమ్మేళనం నిర్వహిం చారు. కొప్పురాజు విజయ సారథి, ఈ ఎల్ వీ అప్పారావు, విష్ణు మొలకల బీమేశ్వర ప్రసాద్, అయినాయి మల్లేశ్వర రావు, చింపయ్య, ఎం.వి.రఘునాథరావు, చందు సూర్య, మొవ్వ సుబ్బారావు పాల్గొని తమ కవితలు వినిపించారు. కార్యక్రమంలో కె.పూర్ణచంద్రరావు, పద్మావతి పాల్గొన్నారు.

కొత్తపేట మహిళా గ్రంథాలయంలో..

కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో స్వరలయ వేదిక నిర్వాహకులు లక్కరాజు సాయి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ కవులు దేవిశెట్టి కృష్ణారావు, జల్లి గంటయ్య,కోట లీలా కృష్ణ, విష్ణుమొలకల భీమేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.సుజాత, బాలచంద్రమౌళి, సిహెచ్. శ్రీదేవి, ఎం.వి.రఘునాథరావు, విజయ్, హరికిషన్ పాల్గొన్నారు.

డాక్టర్ అఖిలను సన్మానిస్తున్న వివిఐటియు యాజమాన్యం

కార్మికులకు ఆసరాగా ఈఎస్ఐ సేవలు : డాక్టర్ అఖిల దాస్

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో సోమవారం కార్మికులు, వారి కుటుంబాలకు ఆరోగ్య,ఆర్థిక భద్రత అందించడానికి అనేక ప్రయోజనాలను అందిస్తున్నామని ఈఎస్ఐ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సవలం అఖిలదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ చందాదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మాట్లాడుతూ ఈఎస్ఐ పథకం కేవలం వైద్య సదుపాయాలకు మాత్రమే కాదని అంతకుమించిన ప్రయోజనాలు మరెన్నో ఉన్నాయని తెలిపారు. స్త్రీలకు ప్రసూతి సమయంలో ఈఎస్ఐ ద్వారా ఆర్థిక సాయం పొందవచ్చని వివరించారు. అనంతరం డాక్టర్ అఖిలను వివిఐటియు డీన్ ఫైనాన్స్ డాక్టర్ కె.సత్యనారాయణ సత్కరించారు. కార్యక్రమంలో పెదకాకాని ఈఎస్ఐ డిస్పెన్సరీ జూనియర్ అసిస్టెంట్ ఏ.రాజేష్, ల్యాబ్ టెక్నీషియన్ భూమన అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

లూధరగిరిలో కవి సమ్మేళనం

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక లూధరగిరిలోని గ్రంథాలయంలో సోమవారం కవి సమేళ్ళనం ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ అధికారి నంద్యాల నాగిరెడ్డి తెలిపారు. సమ్మేళనంలో జిల్లా రచయితల సంఘం నాయకులు పాల్గొన్నారు. మంచి పుస్తకం, దేవాలయాలు పుస్తక భాండాగారాలు,పుస్తకం నా ప్రియ నేస్తం, గ్రంథశాల అక్షరాలయం చెట్టు ముచ్చట్లు అనే అంశాపై వారు వారి కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో కవులు నానా, గొల్లపూడి గిరిభూషణరావు, తాటికోల పద్మావతి, పింగళి భాగ్యలక్ష్మి, కొణతం నాగేశ్వరావు, ఎస్.యం.సుభాని, గౌరవరపు గురవయ్య పాల్గొన్నారు. అనంతరం కవులు అందరిని దుశ్శాలువాలుతో, మెమౌంట్ మరియు ప్రశంస పత్రంతో సత్కరించటమైనది. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి నంద్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికులు యస్.సంగీతరావు, యల్.కిషోర్, బి.మంత్రయ్య, బి.ప్రభాకర్, బి.ప్రవీణ్, బి.శరత్ పాల్గొన్నారు.

షఉ పంపిణీ చేస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు స్పోర్ట్స్ షఉ పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడలకు ఉపయోగపడే బూట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయిని పి.సత్య కళ తన భర్త కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు రూ.15 వేల విలువైన 25 జతల బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్. అనురాధ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆఖరి కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నైకి చెందిన పినాకిల్ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి హాజరై ప్రసాదాల పంపిణీ ప్రారంభించారు.

20, 21, 22 తేదీల్లో తాగునీటికి అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

తక్కెళ్లపాడులోని గుంటూరు నగరపాలక సంస్థ హెడ్‌వాటర్‌వర్క్స్ పంపింగ్ రిజర్వాయర్‌కి వెళ్లే ప్రధాన పైప్‌లైన్‌పై ఏర్పడిన లీకు మరమ్మతుల కోసం ఈనెల 20వ తేదీ ఉదయం నుండి హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ పాయింట్‌ని నిలిపి వేయడం జరుగుతుందని, దీని వలన 20 నుండి 22వ తేదీ వరకు నగరంలో తాగునీటి సరఫరాకి అంతరాయం కలుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ నగర్, శారదాకాలనీ, వసంతరాయపురం, హెచ్ఎల్ఆర్, హనుమయ్య నగర్, స్తంభాల గరువు, శ్యామల నగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, మార్కెట్ యార్డ్, హౌసింగ్ బోర్డ్, బిఆర్ స్టేడియం, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, కెవిపి కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, తారకరామ నగర్ రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. 22వ తేదీ సాయంత్రం పాక్షికంగా, ఆదివారం ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని, కావున ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకొని సహకరించాలని కోరారు.

పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆగస్టులో జరిగిన ఎమ్మెస్సీ యోగా 4 వ సెమిస్టర్, పీజీ డిప్లొమా ఇన్ యోగ 2వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ సోమవారం తెలిపారు. రీవాల్యూయేషన్ కొరకు ఈనెల 26వ తేదీ లోపు ఒక్కొక్క పేపరుకు రూ.1860లు చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయులకు డిఇఒ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల్ని అభినందిస్తున్న డిఇఒ

జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా అవార్డులు పొందిన జిల్లాకు చెందిన ఉర్దూ ఉపాధ్యాయులను జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి.రేణుక అభినందించారు. తాడేపల్లి ఎంపీపీఎస్ బి.ఆర్ పురానికి చెందిన ఎం.బురాన్, చేబ్రోలు మండలం సిరాజ్ బేగం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన షేక్.అర్షతుల్లా, మేడికొండూరు మండలానికి చెందిన లాలీమూన్ అవార్డులు అందుకున్నారు. వీరిని డిఇఒ సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ అవార్డు పొందిన ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పని చేయాలని, ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉందని దానిని అభివద్ధి చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు. గుంటూరు మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఖుద్దూస్, ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీఅధికారి ఎండి ఖాసీం మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయులకు ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుతో పాటు రూ.10వేల నగదు పొందారని తెలిపారు. తల్లిదండ్రులను చైతన్యపరిచి ఉర్దూ భాషను అభివద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంటిఎ నాయకులు సయ్యద్ ఇషాక్, హసన్ బేగ్, షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

చిప్స్ కాలేజీలో ఫార్మసీ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విద్యాధర

చిప్స్ ఫార్మసీ కాలేజిలో 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర మాట్లాడుతూ 'వ్యాక్సినేషన్ యొక్క మద్దతుదారులుగా ఫార్మసిస్టులు' అనే థీమ్‌తో వారోత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. వ్యాధులను నివారించటానికి, సమస్యలన తగ్గించటానికి, సహజ ఆరోగ్యం కాపాడటానికి టీకాలు వేయటం అత్యంత ప్రభావవంతమైన ప్రజారోగ్య వ్యూహాలలో ఒకటని తెలిపారు. ఫార్మసిస్టులు ప్రజలకు అవగాహన కల్పించటంలో, సందేహాలను నివృత్తి చేయటంలో తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవటంలో, వ్యక్తులను సురక్షితమైన, సకాలంలో టీకాల వైపు నడిపించటంలో కీలకపాత్ర పోషిస్తారన్నారు. కమ్యూనిటీ, క్లినికల్ సెట్టింగ్‌లలో వారి ఉనికి వారిని భారత దేశ రోగనిరోధకత ప్రయత్నాలను బలోపేతం చేయటానికి కీలకమైన పాత్రదారులుగా చేస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో కవి సమ్మేళనం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న నక్కా ఆనందబాబు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయంలో సోమ వారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. కవి సమేళ్ళనంలోకవులు పాల్గొని మంచి పుస్తకం, దేవాలయాలు పుస్తక భాండాగారాలు, పుస్తకం నా ప్రియ నేస్తం, గ్రంథశాల అక్షరాలయం, చెట్టు ముచ్చట్లు అనే అంశాలపై కవితలు వినిపించారు. కార్యక్రమంలో రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజ్యలక్ష్మి, టి.పద్మావతి, ఎ.వి.కే సుజాత, ఎం. సుభద్రాకష్ణ , ఎస్.రమణి, ఎస్ఎం సుభాని, బి.జమదగ్ని, సయ్యద్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు చేతులమీదుగా కవులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు కందుల ఝాన్సీలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పద్ధతి మార్చుకోండి

గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరిస్తున్న అర్జీలపట్ల పూర్తి స్థాయి శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలితో కలసి గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిచంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్‌కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు అందజేస్తారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని, అయితే కొంత మంది అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధ వహిస్తున్నట్లు కనిపించడం లేదని, అటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్నిసార్లు క్రిందిస్థాయి సిబ్బంది పర్యవేక్షణ కనిపిస్తుందని, సరైన సమాచారం ఇవ్వట్లేదని, సమస్య కొనసాగుతోందని అన్నారు. పద్ధతులు మార్చుకోవాలని, స్వయంగా పర్యవేక్షణ చేయాలని, సమస్యల పరిష్కారంపట్ల దష్టి సారించి పరిష్కారం చేయాలని లేదా దానిపరిస్థితి స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ కు 247 అర్జీలు అందాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొలకలూరు పంచాయతీ బాధితుల ధర్నా..

కొలకలూరు పంచాయితీలో పనిచేసి వివిధ కారణాలతో తొలగించబడిన బాధితులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. దళిత వాడ గ్రంథాలయంలో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎం.రత్నరాణిని తప్పుడు తీర్మానంతో తొలగించారని, పంచాయతీ వాటర్ డ్రైవర్లుగా పనిచేస్తున్న అనిల్, తిరుమలరావు, బాలాజీకి ఇవ్వాల్సిన రూ.1.30 లక్షలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. దళిత వాడలో డయేరియా ప్రబలినప్పుడు నీరు సరఫరా చేసిన ఏపూరి శివయ్యకు పూర్తిగా డబ్బులు చెల్లించలేదన్నారు. అలాగే ఆహారం సరఫరా చేసిన సుద్దపల్లి నళినీకి పూర్తిగా నగదు చెల్లించలేదన్నారు. వాటర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు, కె.సీతారామాంజనేయులుకు వారు అడిగినప్పుడు సంతకాలు పెట్టలేదనే వ్యక్తిగత కక్షతో 24 నెలలు జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారన్నారు. ధర్నా అనంతరం దాదాపు 15 రకాల సమస్యలతో కూడిన అర్జీని గ్రీవెన్స్‌లో అందచేశారు.ధర్నాలో బాధితులు సుద్దపల్లి నళినీ, ఏపూరి వీరవెంకట సత్యన్నారాయణ, ఎం.రత్నరాణి, మోజేస్, కాలిశెట్టి రమేష్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సిఐ సతీష్‌కుమార్‌ను హత్యచేసిన వారిని అరెస్టు చేయాలి..

టిటిడి అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్‌గా పనిచేసి పేరు తెచ్చుకున్న సిఐ కె.సతీష్‌కుమార్‌ను మృతిపై సిబిఐగానీ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిసి శాలివాహన సంఘం, వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరారు. సతీష్‌కుమార్‌ను కుట్రపూరితంగా హత్య చేశారని అన్నారు. పరకామణి అవినీతిపై ఫిర్యాదు చేసినందుకే సతీష్‌ను హత్య చేశారని, కావున హత్య చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఓబిసి నాయకులు అంగిరేకుల వరప్రసాద్, భగత్‌సింగ్, సింహారావు జూపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూమిని ఆక్రమించుకున్నారు..

ప్రత్తిపాడు మండలం, చినకోండ్రుపాడుకు చెందిన పంతంగాని సంసోన్ తన రెండు ఎకరాల పొలాన్ని 2007లో మాజీ మంత్రి ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అప్పటి నుండి తనకు న్యాయం చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావట్లేదని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు. సర్వే నెంబర్ 113/1లోని 2.26 సెంట్లు భూమిలో కొన్ని పనులు చేయించటానికి వెళ్లగా నా భూమి ఆక్రమణకు గురైనట్లు తెలిసిందన్నారు. నాకు మా నాన్న ద్వారా సంక్రమించిన ఈ స్థలం తప్ప వేరే ఆధారం లేదన్నారు. ఈ స్థలం గురించి అడిగితే తనపై పలుమార్లు దాడులు జరిగాయన్నారు. కన్నవారితోటకు చెందిన డాక్టర్ శనక్కాయల గౌరీశంకరకృష్ణారావు పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. కావున తనకు న్యాయం చేయాలని కోరారు.

గ్రీవెన్స్‌కు అధికారులందరూ హాజరవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీ అందచేస్తున్న సిపిఎం నాయకులు

గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ శ్రీనివాసులు, మేయర్ కోవెలమూడి రవీంద్ర బాధితుల నుండి 26 అర్జీలు స్వీకరించారు. తొలుత డయల్ యువర్ కార్యక్రమంలో కమిషనర్ ఫోన్ ద్వారా 20 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీబాష పాల్గొన్నారు.

ఇన్నర్ రింగురోడ్డు నిర్వాసితులకు ఇళ్లు నిర్మించాలి

మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్ 3 నిర్మాణంలో ఇళ్ళు కోల్పోయిన పేదలకు వెంటనే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు.హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇళ్లు నిర్మించి ఇస్తామని కమిషనర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో బాధితులకు సంబంధించిన వివరాలను కమిషనర్‌కు అందచేశారు. రోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన పేదలకు వెంటనే ఇళ్ళు నిర్మించి ఇస్తామని ఇళ్లు తొలగించిన సమయంలో ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారన్నారు. కానీ ఇంత వరకూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. పేరేచర్ల, ఏటుకూరు ప్రాంతాల్లో పియంఎవై - ఎన్‌టిఆర్ నగర్‌లలో బాధితులకు పట్టాలు ఇచ్చారని, ఇళ్ల నిర్మించలేదన్నారు. దీంతో బాధితులు అద్దె ఇళ్లలో నివశిస్తున్నారని, వారంతా రోజువారీ పనులు చేసుకునే కూలీలని తెలిపారు. కావున ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సిపిఎం నాయకులు షేక్.ఖాశింషహీద్, పట్టాదారులు నరసింహారావు, పి.కాశమ్మ, జి.సామ్రాజ్యం, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మలినేని కాలేజీలో సహకార వారోత్సవాల సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

సహకార సంఘాల వారోత్సవాలలో భాగంగా మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ది విశాఖపట్టణం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సౌజన్యంతో సోమవారం ' కోఆపరేటివ్స్ బిల్డ్ ప్రాస్పరిటీ ఫర్ ఆల్' అనే అంశంపై పీజీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు. బ్యాంకు మాజీ చైర్మన్ మానం ఆంజనేయులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో సహకార బ్యాంకుల పాత్ర ఏవిధంగా ఉంటుందో వివరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ సహకార బ్యాంక్‌లు మధ్యతరగతి, చిరు వ్యాపారులకు సరళమైన రుణసదుపాయం ఎలా అందిస్తాయో వివరించారు. అనంతరం బ్యాంకు అధికారులు, విద్యార్థులతో కలిసి వారోత్సవాల లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీన్ ఆఫ్ అకడమిక్స్ ప్రొఫెసర్ జె.కిషోర్‌బాబు, ఎంబిఎ విభాగాధిపతి పి.కళ్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న బ్యాంకు అధికారులు, విద్యార్థులు